

# జీవిత పాఠం

వారణాసి రామకృష్ణ

జీవితాన్ని ఒక్కొక్కరూ ఒక్కొక్క రీతిలో అర్థం చేసుకుంటారు. అలా అర్థం చేసుకున్న దాన్లోంచి ఓ అవగాహనకొచ్చి తన ప్రవృత్తికి తగిన రీతిగా దాన్ని మలచుకుని జీవితం సాగిస్తారు.

నా స్నేహితుడు రాఘవరావు ముక్కోపి. కానీ చాలా మంచి మనిషి. లౌక్యం చాకచక్యం అస్సలు లేవు. ఉన్నదున్నట్లు ముక్కుకు సూటిగా చెప్పడం, తన పనితాను చేసుకుపోవడం అతని నైజం ! తొందరపాటుతనం అతని బలహీనత !

ఇక నా బంధువు బ్రహ్మాజీరావు మనస్తత్త్వం ఓ పట్టాన అంతుబట్టదెవరికీ ! మనిషి పైకి ఓ విధంగా మాట్లాడాడు అంటే దానికి లోపల వ్యతిరేకంగా అర్థం చేసుకున్నాడని మనం అనుకోవాలి. లేకపోతే దెబ్బ తినేస్తాం !

ప్రతి విషయంలోనూ లౌక్యమే ! ప్రతి మాటా చాకచక్యంగా ఉంటుంది. బ్రహ్మాజీరావు అంతరంగాన్ని పసిగట్టడం ఆ బ్రహ్మదేవుడికూడా అంత సులభ సాధ్యం కాదు.

ఇంతకీ అసలు విషయం ఏమిటంటే — కూతురి పెళ్ళి చెయ్యాలని రాఘవరావు సంబంధాలు వెతుకుతుంటే ఎవరో బ్రహ్మాజీరావు కొడుకు గురించి చెప్పారట. అతను మరిన్ని వివరాలు తెలుసుకోగా నా పేరు బైటికొచ్చింది. దాంతో రాఘవ వచ్చి "బ్రహ్మాజీరావు గారు నీకు బంధువని తెలిసి చాలా సంతోషించాను. మన పుష్పకి వాళ్ళబ్బాయితో పెళ్లి సంబంధం మాట్లాడుదామనుకుంటున్నాను. నీ సలహా చెప్పు" అడిగాడు.

ఒక విధంగా ఈ సంబంధం సెటిలయితే నాకు సంతోషమే కానీ సెటిలవుతుందా ? పిల్లికీ, ఎలక్కీ స్నేహం కుదిరేనా ? పులికి మేకకీ మిత్రత్వం ఏర్పడేనా ?? అలాగని బ్రహ్మాజీగారు చెడ్డవాడేమీ కాదు. అతని గురించి చెడుగా చెప్పడం బాగుండదు. పైగా బ్రహ్మాజీరావు లౌక్యుడు కానీ వాళ్ళబ్బాయి మంచివాడే ! పోనీ ఈ సంబంధం విషయంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోకు. ప్రొసీడ్ అవు —అని రాఘవతో చెప్పినా కష్టమే. రేపొద్దున్న ప్రతి చిన్న సంఘటనకీ బ్రహ్మాజీరావు మడత పేచీలు పెడుతుంటే వీడు తట్టుకోలేడు. పెద్ద సమస్య వచ్చిపడింది నాకు ?

"చూడు రాఘువా ! బ్రహ్మాజీరావు కొడుకు మంచివాడు ! బేంక్‌లో ఆఫీసరు ! సంబంధం మంచిదే ! కాకపోతే మిగతా విషయాలు మాత్రం మరో మంచి మధ్యవర్తిద్వారా ముందే ఖచ్చితంగా తెలుసుకో ! వాళ్ళ కోరికలు, వాళ్ళేమనుకుంటున్నారో అన్నీ ముందే మాట్లాడుకుని ఆ తర్వాతే ముందుకెళ్ళు ! అంతేకానీ నీ వైపు ఆలోచిస్తూ వెళ్ళకు !" ప్రోత్సాహంగానే చెప్పాను.

"అలాగే ! ముందసలు ఒకసారి మనిద్దరం వెళ్ళి అతనితో మాట్లాడితే బాగుంటుంది" అన్నాడు.

"నేనా ? వద్దు రాఘవా ! మధ్యవర్తిగా మరో మనిషి ఉండడం అన్ని విధాలా శ్రేయస్కరం!" చెప్పాను.

"అలా కాదురా ! ముందసలు మనం వెళ్ళి వాళ్ళ ఇల్లూ వాకిలీ చూడాలి. అతనితో మాట్లాడాక వాళ్ళ అబ్బాయిని చూశాక ఆ తర్వాతే పెళ్ళి గురించి ఆలోచించుకోవచ్చు" వాడు చెప్పింది విన్నాక ఇదే బాగుందనిపించి సరే నన్నాను.

ఆ తర్వాత రాఘవ ఫోన్‌లో బ్రహ్మాజీరావుని కాంటాక్ట్ చేసి ఆదివారం కలుసుకునే ఉద్దేశ్యం చెప్పాడు. అయితే నేను ఊహించిన విధంగానే బ్రహ్మాజీరావు ఈ ఆదివారం తన ఇంటికెవర్నో ఆహ్వానించానని అన్నాట్ట. ఇంకోసారి ఆదివారం కలవడం గురించి అడిగితే అర్జెంట్ పనిమీద తాను ఆఫీసు కెళ్తున్నానని, మరోసారిమరేదో అవాంతరమని ... మొత్తానికి ఇలా నాలుగు ఆదివారాలు గడిచాక కానీ మహానుభావుడు —సరే రమ్మనలేదు ! గవర్నర్ అపాయింట్‌మెంట్ దొరికినంత ఆనందంగా రాఘవ ఎగిరిగంతేసి చెప్పాడా విషయాన్ని.

ఇద్దరమూ బ్రహ్మాజీరావు ఇంటికెళ్ళాం. కుశల ప్రశ్నలు, పరస్పర పరిచయాలు ముగిశాయి. బ్రహ్మాజీరావు కుర్చీలో కూర్చునే గదపకున్న కర్టెన్ తొలగించి తల లోపలి గదిలోకి దూర్చి "రెండు టీలు పట్టుకురా సామ్రాజ్యం!" అని భార్యతో చెప్పి తిరిగి రాఘవ వంక చూసి "మీరు టీ తాగుతారా ! కాఫీ తాగుతారా?" అడిగేడు.

"ఏదైనా ఫరవాలేదు" అంటూ రాఘవ ఇబ్బందిగా నవ్వాడు.

"అలా కాదు ! మీరేది తాగుతారో చెప్పండి!"

"ఇప్పుడేమీ వద్దులెండి" మొహమాటంగా రాఘవ అన్నాడు.

"అలా మొహమాటపడతారేంటి ? ఇంట్లో కాఫీ పొడి ఉంది. టీ డికాషన్ రెడీగా ఉంది ! మీ కేది కావాలో అది తాగొచ్చు!" గలగలా నవ్వుతూ అన్నాడు.

"గతికితే అతకదని అంటారు ! ముందసలు మా కుటుంబం గురించి చెబుతాను. నా కిద్దరు ఆడ పిల్లలు. పెద్దది పుష్ప. ఎమ్మే పాసయి సెంట్రల్ ఎక్సయిజ్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తోంది. పుష్ప చదువులో ఫస్టు ! ఆటల్లో బెస్టు ! మా అమ్మాయని చెబుతున్నాననుకోకండి. కానీ పుష్ప చాలా చలాకీ అమ్మాయి..." ఉత్సాహంగా చెప్పుకుపోతున్న రాఘవని నవ్వుతూ చూస్తూ బ్రహ్మాజీరావు "వెరీగుడ్ ! వెరీగుడ్ !" అంటూనే నీ అభిప్రాయమేంట్రా అన్నట్లు నా వంక చూశాడు. ఇక నోరు విప్పకపోతే బాగోదని నేను —"బాబాయ్ ! మన సుధాకర్‌కు తగిన అమ్మాయి పుష్ప ! మీరు అమ్మాయిని చూసి తక్కిన విషయాలు మాట్లాడుకుంటే బావుంటుంది" అన్నాను. బాబాయి రాఘవ వంక చూసి "అలాగే... అలాగే..." అంటూ మళ్ళీ మరి మిగతా విషయాల సంగతేంటోయ్ చెప్పమన్నట్టు కనుబొమ్మలెగరేస్తూ నన్ను చూసి నవ్వి కుర్చీలోంచి లేచి లోనికెళ్ళాడు. లేచి లోపలికెందుకెళ్ళాడో నాకు తెలుసు.

ఇదే అదనుగా ఆయన భావాన్ని అర్థం చేసుకున్న నేను "ఒరే రాఘవా ! తక్కిన విషయాలు అవీ తర్వాత వచ్చి మాట్లాడుతానని ఆయనతో చెప్పి పెళ్ళి చూపులకెప్పుడొస్తారో కనుక్కో ముందు!" అన్నాను కుర్చీలోంచి లేచి నిలబడి !

"తక్కిన విషయాల గురించి తర్వాతెప్పుడో మాట్లాడేదేంటి ? అన్నీ ఇప్పుడే చెప్పేస్తే పోలా!" అన్నాడు తొందర తొందరగా ఎవరో తరుముకొస్తున్నట్టు !

"వద్దురా... ముందు పిల్లని పిల్లాడు చూడనీ ! తర్వాత అన్నీ చెబుదువుగానీ..." అని నేను అంటుండగానే లోనుంచి బాబాయి రావడం, నిలబడ్డ మా ఇద్దర్నీ చూసి — "అదేంటి వెళ్ళి పోతున్నారా అప్పుడే" ఆదుర్దా నటిస్తూ అనేసి తిరిగి లోనికి చూస్తూ "సామ్రాజ్యం ఇంకా కాఫీ చెయ్యడం అవలేదా?" అరిచేడు గట్టిగా. మా పిన్ని గది గుమ్మందాకా వచ్చి —"అదేమిటి ? అసలు టీ కావాలో కాఫీ చెయ్యాలో మీరు చెప్పందే?" అంది నిష్ఠూరంగా !

"ఏదో ఒకటి తీసుకురాకపోయావా ? వీళ్ళు బయలుదేరుతున్నారు" బాబాయి అనేసరికి నేను కల్పించుకుని "పరవాలేదులే బాబాయ్! మళ్ళీ కలుద్దాం" అంటూ బైటికి అడుగువేశాను.

గేటు దగ్గరికి రాగానే రాఘవ ఉన్నట్టుండి "మీతో ఒక ముఖ్య విషయం చెప్పాలి!" అంటూ బ్రహ్మాజీరావుకేసి చూసి అతను సమాధానమైనా చెప్పకముందే తనే "మా అమ్మాయి కట్నానికి వ్యతిరేకి ! కట్నం తీసుకునే కుర్రాడ్ని తను చేసుకోదు. నా అభిప్రాయం అదే అనుకోండి. పిల్లలను నేను ఉన్నంతలో ఒక ఆదర్శంగా పెంచి పెద్ద చేశాను. మీకు ఈ ప్రతిపాదన నచ్చితేనే మనం ప్రొసీడవుదాం!" అనర్గళంగా చెప్పుకుపోతున్న అతని వంక బాబాయి కొరకొరా చూశాడు. ఆపైన ఇలాంటి దగుల్బాజీ సంబంధం తెచ్చేవేంట్రా అన్న లెవెల్లో నా వంక చూశాడు. అయినా రాఘవ అర్థం చేసుకోకుండా —

"మీరు బాగా చదువుకున్న వ్యక్తులు ఉన్నతమైన భావాలు ఉంటాయని చెప్పారు. మనం ఒకరి గురించి మరొకరు బాగా తెలుసుకుని ముందుకు వెళితే అన్ని విధాలుగా బాగుంటుంది. ఏమంటారు ?" అంటూ ప్రశ్నించేసరికి బాబాయి నవ్వుతూ "తప్పకుండా!అసలు మీలాంటి మంచి సంబంధం

## మరపురానివి బోలెడు!



ఇష్టమైనవి: సంగీతం, కవిత్వం, సముద్రం.
నచ్చనివి: ద్వంద్వ ప్రకృతులు, నీచ ప్రవర్తన,
ఇష్టమైన టీవీషోలు: బిబిసిలో వచ్చే 'హార్ట్ టాక్', నేషనల్ జాగ్రిఫిక్ ఛానెల్.
మరువలేని క్షణాలు: నా జీవితమంతా అవే! ఎన్నని చెప్పను?
అబద్ధాలెప్పుడు చెబుతారు? :అవసరమైనప్పుడల్లా
జీవితాశయం: సొంత వ్యాపారంతో గుర్తింపు పొందాలని.
అలర్జీలు: పిల్లులు, తీవాచీలు, కొందరు జనం, పుష్పాల్లోని పరాగం,
భయంకలిగేది: రాత్రిపూట సముద్రాన్ని చూస్తే.
తరచూ వచ్చే కల?: సముద్రాలు, ఎడారులు, కొండల వెంట నడిచివెళ్ళినట్లూ, 'సుస్మితా సేన్' సొంతం అని పేరున్న ఓడ మీదతిరిగి రావడం.
ఎంతో ఇష్టపడి చేయాలనుకున్న పాత్ర?: ఏదీ లేదు. అంటుంది సుస్మితాసేన్. చక్కని పాత్రలే లేవా? లేక...?

## చెట్లు చుట్టూ నా హీరోలతో...

"....తిరుగుతూ, పరుగెత్తడమే బాగుంది. ఐయామ్ హాపీ!" అంటూందిట లోలో— కరిష్మాకపూర్, ఇటీవల అభిషేక్ బచ్చన్, జేవాడియాలతో.



కరిష్మకు పెళ్ళి అయిపోయింది లేదా, నిశ్చితార్థం అయింది అన్న వందతులు విపరీతం కావడంతో ఇలా అంటున్నదిట. పుకార్లు విని విసుగెత్తిన కరిష్మ ఎప్పుడూ షూటింగుల్లోనే మునిగి తేలుతూందిట. ఇతర విషయాలేమీ పట్టించుకోకుండా. "కాస్త ఊపిరి పీల్చుకోనివ్వండి. ప్రస్తుతానికి నా సినీ హీరోలతో డ్యూయెట్లు పాడుకుంటూ, చెట్లు, పుట్టల చుట్టూ గంతులెయ్యడమే హాయిగా ఉంది" అంటూంది నవ్వుతూ. శ్యామ్ బెనెగల్ చిత్రం 'జుబేదా'మీద లోలో ధ్యాసంతా ఉందిప్పుడు. డేవిడ్ ధావన్ తీయబోతున్న షారూఖ్‌ఖాన్ చిత్రానికి మాటలు జరుగుతున్నాయి. ఆల్‌ద బెస్ట్ లోలో! బీ హ్యాపీ!

## స్టార్లు సన్యాసులు కారట!

మీడియాను పొగిడే హీరో మరొకరున్నారు. అతనే సంజయ్‌కపూర్. "బ్రిటిష్ టాబ్లాయిడ్లకన్నా మన ప్రెస్ చాలామేలు. ఓ సెలెబ్రిటీ గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి జనానికి కలగడంవల్లే కాబోలు ఇన్ని కబుర్లు బయటికొస్తుంటాయి. ఇటీవల నా గురించి చాలా రాశారు. రవీనాటాండన్, సుస్మితాసేన్‌లతో నేను ప్రేమవ్యవహారాలు నడిపానని పుకార్లు ప్రచారం చేశారు. అయినా నేనెప్పుడూ ఇంటర్వ్యూలు తప్పించుకోలేదు. ఎవరితో గొడవపడలేదు.



అయినా మనం అసలు సంగతంటూ చెప్పకపోతే వాళ్లుమాత్రం ఏంరాసుకుంటారు పాపం? మనం చెప్పినదానికి కాసిన్ని మసాలాలు జోడించి ప్రజలకు ఆనందం కలుగజేస్తారు. అతిశయోక్తులుంటాయి వారి రాతల్లో. అయినా స్టార్లు స్టార్లే... సన్యాసులేం కారుగా!" అంటున్నాడు ఎస్. కపూర్. నిజమే చెప్పాడా ఏంటి?

## "నేనూ మీడియాను గౌరవిస్తాను!"

అంటున్నాడు మరో హీరో (?) అర్బాజ్‌ఖాన్. "నాతో మీడియా ఎప్పుడూ ఫ్రెండ్లీయే. నేనూఅంతే. ఓ పరిమితి వరకే మీడియాకు నా విషయాలు చెబుతాను. వాళ్లు మరీ నా సొంతవిషయాల్లోకి ఎంటరైతే, సహించను! ప్రశ్నలడిగే హక్కులిస్తాను వారికి.



కాని అన్నింటికీ జవాబు చెప్పాలన్న నియమమేం లేదుగా! కొన్నిటికి సమాధానం ఛస్తే చెప్పను! ఎవరైనా ప్రశ్నలకు జడిసి ఇంటర్వ్యూలివ్వకుండా ముఖం చాటేస్తే, అంతేసంగతులు! వాళ్లు బలైపోతారు జర్నలిస్టులకు! ఉన్నవీ లేనివీ రాసిపారేస్తారు మరి! అది మంచిది కాదు.

ప్రెస్‌కూడా ఎదుటివారిని గౌరవించడం నేర్చుకోవాలి. నాకూ, గోవిందకూ గొడవలొచ్చాయని ఓసారి రాసారు. నేనేమీ అనలేదు మరి!" అంటూ చెప్పుకొస్తున్నాడు ఖాన్. ఏదోఅనకపోతే వీళ్లుమాత్రం లేనిది రాస్తారా?

---

కోసమే మేం ఇన్నేళ్ళుగా చూస్తున్నాం ! డబ్బుదేముంది ?... వెధవది ! ఇవాళ ఉంటుంది.... రేపు పోతుంది !" చెబుతుంటే రాఘవ కళ్ళల్లో మెరుపులు మెరిశాయి.

"సరే ! అయితే ! మీరు మా ఇంటికెప్పుడొచ్చేదీ దయచేసి కాస్త ముందుగా కబురు చెయ్యగలరు" అన్నాడు వినయంగా.

"తప్పకుండా ! త్వరలోనే మిమ్మల్ని కలుస్తాను" బాబాయి హామీ ఇచ్చాడు.

ఇక ఆ తర్వాత వారం... పది రోజులు... నెల... నెలన్నర ! రాఘవ నన్ను కలవడం బ్రహ్మాజీరావుగారు ఎప్పుడొస్తున్నారని అడగడం ! వాడితో డైరెక్టుగా చెప్పలేక అలాగని చెప్పకుండా ఉండనూ లేక బాబాయి గురించి చెప్పకనే చెప్పాను.



అయినా వీడికి అర్థమైందా ? అవలేదు. నాతో లింకు తగ్గించి డైరెక్టుగా బాబాయితోనే టెలిఫోన్ సంభాషణలకి దిగేశాడు.

బాబాయి ఇదిగో ఈ వారమే మీ ఇంటికొస్తున్నాం అని ఓ కబురు... దాని వెనగ్గా ఈ వారం కాస్త బిజీ అన్న వార్త ! ఆ తర్వాతోసారి ఇవాళే మీ ఇంటికొచ్చేస్తున్నాం అన్న సందేశం ! అది అందీ అందేలోగానే మా వాడికి బ్యాంక్‌లో ఇన్‌స్పెక్షన్ ఉందట అన్న సంగతీ ! —ఇలా మరో ఆరు నెలలు గడిచినా రాఘవకి అసలు విషయం అర్థం కాలేదు.

ఉరుము ఉరిమినట్టు ఓ రోజు వీరావేశంగా వచ్చి —

"ఏమిట్రా మీ బాబాయి ! ముహూర్తాలు అన్నాడు... మంచి రోజులు అన్నాడు... జాతకాలు చూపించాలి అన్నాడు. ఆనక కలవలేదు అన్నాడు. మళ్ళీ ఆయనే ఫోన్ చేసి జాతకాల మీద తనకి నమ్మకం లేదన్నాడు. అమ్మాయిని చూస్తాన[illegible] నచ్చిందన్నాడు. పెళ్ళి ముహూర్తా[illegible]రించి అడిగితే ఏదో చెప్తాడు ! ఊళ్ళో అందరికీ దీని గురించి మొత్తం తెలిసిపోయింది. తలెత్తుకుని తిరగలేక పోతున్నాం ! సంబంధం అతనికి ఇష్టమో తెలీదు లేదో తెలీదు ! బాగా ఆలోచిస్తే డబ్బు యావ ఎక్కువని, కట్నం అడగలేక ఇలాగ చేస్తున్నాడేమోనని అర్థం అవుతోంది. అసలు మొదటిరోజే అసలు సంగతి చెప్పి ఏడిస్తే ఈ బాధంతా లేదు కదరా" అంటూ నా మీద ఇంతెత్తున ఎగిరాడు.

నాకేం చెప్పాలో అర్థం కాలేదు. మౌనంగా ఉన్న నన్ను మింగేసేలా చూస్తూ —

"అసలు నిన్ను తిట్టాలి ముందు ! ఆయన గురించి ముందే చెప్పొచ్చుగా ! నీ కారణం వల్లనే ఇదంతా జరిగింది. నీ ఉదాసీనత వల్ల, పట్టించుకోకపోవడం వల్లే ఇలా జరిగింది!" అంటూ కోపంగా అన్నాడు.

వాడి వేడి కాస్త తగ్గగానే నేను వాడి చేతులు నిమురుతూ సౌమ్యంగా "చూడరా ! లోకంలో లౌక్యం ప్రతిచోటా ఉంది. నువ్వు పని చేసేది టెలిఫోన్ డిపార్ట్‌మెంట్ కనుక నీ భాషలోనే చెప్తాను. మీ డిపార్ట్‌మెంటును డివోటీ అంటారు. దీనికో చైర్మను. మళ్ళీ ట్రాయ్ అని, కేంద్ర టెలి కమ్యూనికేషన్ మంత్రి అని, ధరల నియంత్రణా మండలి అని సవాలక్ష పేర్లతో బోలెడంత మంది సి[illegible]... అధికారులూ ! ఇవన్నీ దేనికి ? జనాన్ని [illegible]చుకోవాలి ! అది చెయ్యాలంటే సూటిగా ఓ డిపార్ట్‌మెంట్‌లో వీలవుతుందా ? లేదు. అందుకే ట్రాయ్... టెలిఫోన్ రెంట్స్ పెంచుతుంది. డివోటీ అంటే "దీనితో నాకేం సంబంధం లేదు" అంటుంది. వోట్ల కోసం కేంద్ర మంత్రి మండలి 'పెరిగిన రేట్లు అమలు చెయ్యడానికే వీల్లేదు' అంటుంది. కోర్టు మరో రకంగా స్పందిస్తుంది. 'ట్రాయ్' ధరల నియంత్రణా తన అధికారం క్రిందికి వస్తుందని చెబుతుంది. రోజూ పేపర్లలో రకరకాల ప్రకటనలు... వార్తలు !... ఇలా తతంగమంతా రెండు నెలలబాటు జనం చూస్తూ ఒక రకమైన మానసిక స్థితికి చేరుకుంటారు. అప్పుడు సడన్‌గా ఓ రోజు అర్థరాత్రి రేట్లు అధికారికంగా పెంచినట్టు ఫలానా వెనుకటి తేదీ నుంచి అవి అమల్లోకి వచ్చినట్లు ప్రకటిస్తారు ! ... అవునా కాదా ? ఇదీ అంతే ! మానసికంగా నిన్నీస్థితికి తీసుకునిరావడమే బ్రహ్మాజీరావు ఆంతర్యం ! ఇప్పుడు ఆయన లక్ష రూపాయలు కట్నం అడగాలే కానీ ఎగిరి గంతేసి నువ్వు ఇచ్చేస్తావు. నీ ఆదర్శాలు, ఉన్నత పెంపకం ఇవన్నీ గాలికి కొట్టుకుపోతాయి ! తొందరపడడం మంచిది కాదు కానీ తొందరగా కొన్ని కొన్నింటిని నేర్చుకోవాలి ! ముఖ్యంగా మనుషుల మనస్తత్త్వాలు మనకు చెప్పే పాఠాలను ఓర్పుగా విని నేర్పుగా నేర్చుకోవాలి!" నా మాటలు పూర్తి కాకమునుపే వాడు "నీకేంరా ! గట్టున కూర్చుని ఎన్నైనా చెబుతావు ! ఆడ పిల్ల తండ్రి హృదయం ఎలా ఉంటుందో ఊహించలేవు ! అయినా నువ్వూ లౌక్యుడివే ! బ్రతకనేర్చిన వాడివే ! నీ సలహా అడగడం నాదే తప్పు !" అంటూ చేతులు విదిలించుకుని వేగంగా వెళ్ళిపోయాడు.

నిజమే ! నేనూ లౌక్యుడినే ! ముందే అనుకున్నట్టు జీవిత పాఠాలు తెలుసుకుని నా ప్రవృత్తికి తగ్గట్టుగా నా రీతిలో నేను బ్రతుకుతున్నాను. కానీ... కానీ రాఘవ లాంటి వాళ్ళ గురించే నా దిగులంతా ! వాళ్ళు జీవితాన్ని అస్సలు అర్థం చేసుకోరు ! ఓ అవగాహనకి రారు ! కానీ తమ ప్రవృత్తికి తగినట్టుగా తొందరపాటునే ప్రదర్శిస్తూ దెబ్బలు తింటుంటారు ! ●